
# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 71 | పేజీలు: 4 | వెల: 4/- | గురువారం • 03, అక్టోబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## విరాళమిచ్చిన సీఎంఆర్ టెక్స్‌టైల్ కంపెనీ

హైదరాబాద్, అక్టోబరు 2 (నమస్తే ఉదయం): వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి సీఎంఆర్ టెక్స్‌టైల్స్ అండ్ జ్యువెల్లర్స్ రూ. 25లక్షలు ప్రకటించింది. సంబంధిత చెక్కును సీఎంఆర్ యాజమాన్యం.. సీఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి అందజేసింది.

# వేయి గోవులు ఇస్తా...

తిరుమల, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):
టీటీడీకి రామచంద్ర యాదవ్ "తిరుమల పరిరక్షణ పాదయాత్ర" ముగింపులో సంచలన ప్రకటన చేశారు.
రోజుకి 30 టన్నుల నెయ్యి తయారీకి కీలక సూచనలు,10 వేల మందికి ఉపాధి కల్పించే ప్రణాళిక రూపొందించాలని
బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ సంచలన ప్రకటన చేశారు.. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటు చేసి, సొంతంగా నెయ్యి తయారీకి తన వంతుగా భారీ రి సాయం ప్రకటించడంతో పాటూ ఓ పెద్ద బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.. వందలాది మంది భక్తులతో కలిసి ఆయన చేపట్టిన "తిరుమల పరిరక్షణ పాదయాత్ర" మంగళవారం ఉదయం స్వామి దర్శనంతో ముగిసింది.
ఈ సందర్భంగా తిరుమలలో విలేఖరులతో కీలక ప్రకటన చేశారు.లడ్డూ ప్రసాదం తయారీలో కీలకమైన, స్వామివారికి పూజల్లో వినియోగించే నెయ్యి సొంతంగా తయారీ కోసం సూచనలు చేశారు..!

### వేయి గోవులు ఇస్తా.. లక్ష గోవులు సమీకరిస్తా..!

కోట్లాది మంది భక్తులు.. వేల కోట్ల ఆస్తులు ఉన్న తిరుమల పుణ్యక్షేత్రంలో సొంతంగా డెయిరీ లేకపోవడం వల్లనే ఈ సమస్యలు వస్తున్నాయి.. లడ్డు ప్రసాదం సహా, పూజా నెయ్యి కూడా అపవిత్రం అవుతుంది. అందుకే సొంత డెయిరీ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామన్నారు.

**బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్**

**లక్ష గోవులు సమకూరుస్తా... టీటీడీ**

**సొంత డెయిరీ ఏర్పాటు చేయండి!**



### మూసి రివర్ బెల్ట్ నివాసితులు
# ఆందోళన చెందొద్దు

**- కలెక్టర్ శశాంక్**

**మూసి రివర్ బెల్ట్‌లో నివాస గృహాల యజమానులకు అవసరాల కోసం రూ.25 వేలు**

రాజేంద్రనగర్,అక్టోబర్ 02(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ గండిపేట్ మండలాల పరిధిలోని ఓసి రివర్ బెడ్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక వెల్లడించారు. ఈ మేరకు రివర్ బెడ్‌లో గృహాల యజమానులు ఆందోళన చెందకుండా ప్రభుత్వం రెండు పడకల గదుల ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ మేరకు కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ... రెండు పడకల గదుల ఇళ్లను పొందిన గృహ యజమానులకు ప్రభుత్వం తక్షణ అవసరాల నిమిత్తం రూ. 25 వేలను మంజూరు చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు మూసి నది రివర్ బెడ్ నివాస గృహ కుటుంబ యజమానులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. అవసరమైతే రాజేంద్రనగర్ తహసిల్దార్ కార్యాలయం,రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయంలో వారి వినతులను,సమస్యలను తెలియజేయాలని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.





# ఇక ఆర్టీసీలో అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే

**దీనికి తోషిబా కంపెనీ సేవలు అవసరం..**

**ఫ్యుయెల్ సెల్ టెక్నాలజీ యూనిట్ల ఏర్పాటుకు ముందుకు రావాలి**

**సింగరేణితో కలిసి పని చేయొచ్చు**

**జపాన్ పర్యటనలో భట్టి విక్రమార్క**

హైదరాబాద్,అక్టోబరు 2(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీ ఆర్టీసీ)లో ఇకమీదట మొత్తం ఎలక్ట్రిక్ బస్సులను వినియోగించాలని యోచిస్తున్నామని, ఇందుకు జపాన్‌లోని తోషిబా కంపెనీ సేవలు అవసరమవుతాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా టోక్యో నగరానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఉత్పత్తుల కంపెనీ తోషిబా ప్రధాన కార్యాలయాన్ని డిప్యూటీ సీఎం బధవారం సందర్శించారు. తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి హిరోషి కనేట, వైస్ ప్రెసిడెంట్ షిగే రిజో కవహర తదితరులు డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికారు. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తులు, సేవలను వివరించారు. సౌర విద్యుత్తులో వినియోగించే ఫొటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ, ఫ్యుయెల్ సెల్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, శక్తిమంతమైన జనరేటర్లు, జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని తెలిపారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణలో పెద్ద ఎత్తున సౌర విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి ఫొటో వోల్టాయిక్ మాడ్యూల్స్ పెద్ద సంఖ్యలో కావాల్సి ఉందని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో ఫ్యుయెల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుందని, తెలంగాణలో సంబంధిత యూనిట్‌లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వక కార్యకలాపాల్లోకి ప్రవేశించనున్నదని, లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు. ఆ తర్వాత తోషిబా ఫ్యుయెల్ సెల్ తయారీ యూనిట్‌ను సందర్శించారు.

అలాగే.. టోక్యో నగరం నుంచి ఒసాకా పట్టణానికి బుల్లెట్ ట్రెయిన్‌లో భట్టి విక్రమార్క వెళ్లారు. 700 కిలోమీటర్ల పొడవైన ఈ రైలుమార్గాన్ని కేవలం 2 గంటల 20 నిమిషాల్లో బుల్లెట్ ట్రెయిన్ ద్వారా చేరుకున్నారు. ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా సాగిందని, ట్రెయిన్‌లో సౌకర్యాలు ఎంతో బాగున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తోషిబా కంపెనీ ప్రతినిధులు స్పందిస్తూ భారతదేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే తమ యూనిట్లను ప్రారంభించామని, దీనిలో తెలంగాణ ప్రముఖమైందన్నారు. తెలంగాణ పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ఎంతో అనుకూలంగా ఉన్నందున.. రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో తమ పరిశ్రమలను విస్తరించేందుకు సానుకూలంగా ఉన్నామని తెలిపారు. ప్రస్తుత ఈవీ వెహికల్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచుతామని, ప్లాంట్ విస్తరణకు ప్రయత్నిస్తామని తెలిపారు.

# రాష్ట్రం, దేశం సుఖసంతోషాలతో ఉండాలి

### పాడిపంటలతో వర్ధిల్లాలి - సీఎం రేవంత్

హైదరాబాద్,అక్టోబరు 2(నమస్తే ఉదయం): దేశం, తెలంగాణ రాష్ట్రం సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో వర్ధిల్లాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. దుండిగల్‌లోని గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో నూతనంగా నిర్మించిన ప్రార్థ?నా మందిరాన్ని రేవంత్ బుధవారం ప్రారంభించారు.

ఏ కష్టం, నష్టం వచ్చినా దత్తపీఠం ప్రార్థనాలయంలో కూర్చుంటే తప్పక ప్రశాంతత చేకూరుతుందని విశ్వసిస్తున్నానని ఈ సందర్భంగా రేవంత్ పేర్కొన్నారు. దసరా ఉత్సవాలను మైసూర్‌లో కాకుండా స్వామిజీ తెలంగాణలో నిర్వహించడం రాష్ట్రానికి శుభసూచికమని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ పేర్కొన్నారు. ఈ ప్రార్థనాలయాన్ని తెలంగాణ భక్తులే నిర్మించారని గణపతి సచ్చిదానంద స్వామిజీ అన్నారు.

రేవంత్‌రెడ్డి ధీరుడని, బుద్ధిమంతుడని ఆయన



కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మరోవైపు హైదరాబాద్ మహానగరంలో సీవరేజ్ ఓవర్ ఫ్లో నివారణ, ఇంకుడు గుంతల నిర్మాణంపై వాటర్‌బోర్డు చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌ను సీఎం రేవంత్ ప్రారంభించారు. లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్ వద్ద మహాత్మగాంధీకి నివాళులర్పించిన అనంతరం స్పెషల్ డ్రైవ్‌కు సంబంధించిన పోస్టర్ ఆయన ఆవిష్కరించారు.

ఇక సరోజినిదేవి ఆసుపత్రి ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం కార్యక్రమాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.

ప్రతి వర్షపు చుక్కను భూగర్భ జలంగా మార్చాలని, అందుకు ప్రజలు తమ ప్రాంగణాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రేటర్ పరిధిలోని వాటర్‌బోర్డుకు చెందిన మొత్తం ఆపరేషన్ మెయింటనెన్స్ డివిజన్లలో సీజీఎం, జీఎంలు ఈ స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభించారు.


### పేదల ఇళ్లపైకి వస్తే
# తీవ్ర పరిణామాలే!

**సుందరీకరణ పేరుతో ఇళ్లను కూలుస్తామంటే ఊరుకోం**

**రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**గోల్నాక డివిజన్‌లో మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటన**

హైదరాబాద్,అక్టోబరు 2(నమస్తే ఉదయం): మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేద ప్రజల పక్షాన నిలబడతామని, వారికి అండగా



ఉంటామని స్పష్టం చేశారు. బుధవారం అంబర్‌పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్‌లోని మూసీ పరివాక ప్రాంతాల్లో కిషన్‌రెడ్డి పర్యటించి, బాధితులను పరామర్శించారు. ఇళ్లను కూల్చేసి, తమను రోడ్డున పడేస్తామంటున్నారంటూ బాధితులు కేంద్ర మంత్రితో చెప్పుకొన్నారు. ఇదేం న్యాయమని వాపోయారు.

వారి బాధలు విన్న కిషన్‌రెడ్డి.. 'మీరెవరూ అధైర్యపడొద్దు. మీ ఇళ్లు కూల్చివేయకుండా నేను మీకు అండగా ఉంటా' అని భరోసా ఇచ్చారు. మూసీ సుందరీకరణను ఎవరు కోరుకున్నారని ఆయన సీఎంను ప్రశ్నించారు. సుందరీకరణ చేయాలంటే పేదల ఇళ్లను కూల్చనక్కర్లేదన్నారు. రూ. 1.50 లక్షల కోట్లు వెచ్చించి సుందరీకరణ చేయాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం ఉన్న మూసీకి ప్రహరీ గోడలను నిర్మించి సుందరీకరణ చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దిక్కుమాలిన చర్యను విరమించుకోవాలన్నారు. మూసీ పరివాక ప్రాంతాల్లో మూడు తరాల వారు నివాసం ఉంటున్నారని, ఇప్పుడు వారి ఇళ్లను కూల్చాలనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టు

**హైడ్రాను నడిపిస్తోంది రేవంత్ కాదు.. రాహుల్..**

**కూల్చివేతలకు కేంద్రం మద్దతు ఉందనిపిస్తోంది**

**మంత్రివర్గ విస్తరణ చేసుకోలేని దద్దమ్మ రేవంత్**

**మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ ఆరోపణలు**

**కూల్చివేతల బాధితులకు అండగా ఉంటాం: కేటీఆర్**

హైదరాబాద్,అక్టోబరు 2(నమస్తే ఉదయం): మూసీ సుందరీకరణ ప్రాజెక్టును కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ డబ్బుసంచుల కోసం తెరపైకి తెచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆయనే వెనక ఉండి పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు పంపిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలను నడిపిస్తున్నది కూడా సీఎం రేవంత్‌రెడ్డి కాదని, రాహుల్ గాంధీయేనని తెలిపారు. ఈ కూల్చివేతలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉందన్న అనుమానం కలుగుతోందన్నారు. హైడ్రాపై ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించడం కేంద్రానికి తెలియకుండానే జరుగుతుందా? అని ప్రశ్నించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. "కాంగ్రెసకు నోట్ల కట్టలు కావాలి.. బాధితుల కష్టాలు పట్టవు. వారు చేసేది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్" అని విమర్శించారు.



మూసీ ప్రాజెక్టును ఏ కాంట్రాక్టర్‌కు అప్పగిస్తారో త్వరలో బయటపెడతానన్నారు. 2400 కిలోమీటర్ల నమామిగంగ ప్రాజెక్టుకు రూ.40 వేల కోట్లు ఖర్చయితే.. 55 కిలోమీటర్లున్న మూసీ ప్రక్షాళనకు రూ.1.50 లక్షల కోట్లు ఎందుకవుతుందని ప్రశ్నించారు. పేదలకు కష్టం వస్తే వాలిపోతానని ఎన్నికల సమయంలో చెప్పిన రాహుల్‌గాంధీ.. ఇప్పుడు పేదల ఇళ్లను బుల్డోజర్లతో తొక్కిస్తుంటే ఎక్కడ చచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మంత్రులు అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి దమ్ముంటే మూసీ పరివాహక ప్రాంతాల్లో ఎటువంటి సెక్యూరిటీ లేకుండా పర్యటించి ప్రజలను ఒప్పించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. "మంత్రివర్గ విస్తరణ చేసుకోలేని దద్దమ్మ రేవంత్‌రెడ్డి.. రాష్ట్రాన్ని బాగుచేస్తానని బయలుదేరాడు" అని కేటీఆర్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు మధ్య సమన్వయం లేదన్నారు.

### మూసీ, హైడ్రా బాధితులకు అండగా ఉంటాం

కాంగ్రెస్ ప్రభుత్వ మూర?పు చర్యలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని కేటీఆర్ అన్నారు. మూసీ, హైడ్రా బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హైడ్రా, మూసీ బాధితులతో ఆయన మాట్లాడారు. వారికి న్యాయపరంగా సాయం చేసేందుకు తమ వద్ద న్యాయవాదుల బృందం ఉందన్నారు. అన్ని అనుమతులున్నా.. ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడుతోందని ఆరోపించారు. కాగా, రాష్ట్ర క్యాబినెట్‌లో రెండోస్థానంలో ఉన్న ఓ మంత్రి.. బుధవారం నగరంలోని ఓ హోటల్లో పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీతో సమావేశమయ్యారని కేటీఆర్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో సునీల్ కనుగోలు కూడా పాల్గొన్నారని తెలిపారు. అదానీతో కాంగ్రెస్ దోస్తీ చేస్తుందా? లేక రాయదుర్గంలోని విలువైన 84 ఎకరాల ప్రభుత్వ భూమిని అదానీకి కట్టబెట్టే కుట్ర చేస్తున్నారా? అని ప్రశ్నించారు.

జనరల్ న్యూస్ GENERAL NEWS
గురువారం ● 03, అక్టోబర్ 2024
నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక




జలమండలి జిఎం సాయి లక్ష్మికి సమస్యలు వివరిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

# మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

**- రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మంచినీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం: జిఎం సాయి లక్ష్మి**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 02 (నమస్తే ఉదయం):** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ప్రజలకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకొని పని చేస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజలకు మెరుగైన మంచినీటిని అందేందుకు ఎప్పటికప్పుడు అధికారులతో చర్చిస్తున్నట్లు ఆయన వివరించారు.బుధవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప పింక్ క్వార్టర్స్ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు మంచినీటి సమస్యను జలమండలి జిఎం సాయి లక్ష్మికి ఆయన వివరించారు.ఈ మేరకు స్థానికంగా ఆయన రాజేంద్రనగర్ జలమండలి జిఎం సాయిలక్ష్మితో కలిసి పర్యటించారు.అనంతరం స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యలను ఆమెకు వివరించారు.నీటి కొరతతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.దీంతో ఇతర మార్గాల ద్వారా నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ప్రజలకు ఏర్పడిందని అన్నారు.

వృద్ధులు, స్త్రీలు, చిన్నపిల్లలతో బయటకు వెళ్లి నీటిని తెచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పరిష్కరించాలని కోరినట్లు కార్పొరేటర్ వివరించారు. ఈ మేరకు జలమండలి జిఎం సాయి లక్ష్మి సానుకూలంగా స్పందించి మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



హైదర్‌గూడ గాంధీ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు,



వివిధ కార్యక్రమాల్లో మందును బహిష్కరిస్తూ ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామ నాయకులు

## దావత్‌లలో మందు బంద్...

# మద్యపాన నిషేధంపై శపథం

**రాజేంద్రనగర్ హైదర్‌గూడ గ్రామ నాయకుల తీర్మానం**

**రంగారెడ్డి జిల్లాలో ప్రజల చైతన్యానికి హైదర్‌గూడలో శ్రీకారం**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):** రంగారెడ్డి జిల్లాలో ప్రజల చైతన్యానికి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ లో స్థానిక నాయకులు శ్రీకారం చుట్టారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గల హైదర్ గూడ లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక నాయకులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ వాసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. శుభకార్యాలలో, దావత్‌లలో మద్యపానాన్ని నిషేధిస్తూ తీర్మానించారు. అన్ని సామాజిక వర్గాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు సమిష్టిగా దావతులలో మద్యపానం జోలికి వెళ్లరాదని , నిర్వాహకులు మద్యం సర్వ్ చేయరాదని శపథం చేశారు. పెండ్లిల్లు, డిన్నర్ల వంటి శుభకార్యాలలో, లేదా దావత్‌లలో బహిరంగంగా మద్యపానం సేవించడం వల్ల మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, యువతరంపై దుష్ప్రభావం చూపుతోందని రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఇది సమాజంపై కూడ చెడు ప్రభావం చూపుతోందని వక్తలు అన్నారు. ఆర్థిక స్తోమత ఉన్నవాళ్లు దావత్‌లో మద్యపానం పంపిణీ చేయడం వల్ల ఆర్థిక స్తోమత లేని వాళ్ళు కూడా అదే దారిలో వెళ్లి ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని విచారం వ్యక్తం చేశారు. బహిరంగ మద్యపాన సేవనం ఏమాత్రం సమంజసం కాదని, నాలుగు గోడలకు పరివితం కావలసిన పనులు బహిరంగంగా జరగడం వల్ల సమాజంపై ఎటువంటి ప్రభావం చూపుతోందో తెలుసుకోవాలని నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దావతులలో మందు చైతన్య ఉద్యమం అత్తాపూర్ హైదర్గూడ నుంచి ప్రారంభమైందని, మొదట రంగారెడ్డి జిల్లాలో ఈ నిషేధం అమలుకు ఉద్యమిస్తామని స్థానిక అఖిలపక్షం నాయకులు శపథం చేశారు. మందు పార్టీల నిషేధం ద్వారా మిగిలే డబ్బులను సామాజిక సేవ కార్యక్రమాలకు ఉపయోగించాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు కొలను సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వరరావు, నారగూడెం మల్లారెడ్డి, మొండ్ర కొమురయ్య, వనం నరసింహ, సోమవారం రాజ్ కుమార్ ,కార్పొరేటర్ సంగీత, మాజీ కౌన్సిలర్ రవీందర్, రణభక్త సమాజం అధ్యక్షులు మొండ్ర నరసింహ, కోలన్ సుధాకర్, సాబాద విజయ్, శేఖర్ రెడ్డి సామాజిక కార్యకర్త జర్నలిస్ట్ మ్యడం మధు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి కమలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

# మాజీ నగర మేయర్ బొంతు రామ్మోహన్‌ను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):** నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ను మాతృ మూర్తి కమలమ్మ స్వర్గస్తులైన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి కమలమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. బుధవారం చర్లపల్లి లోని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ నివాసానికి సీఎం రేవంత్‌రెడ్డి, సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ,కాప్రా సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి లువిచ్చేసి పరామర్శించారు. రామ్మోహన్, ఆయన సతీమణి చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలను స్థానిక నాయకులు, కార్యకర్తలు ఓదర్చారు.



కమలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మైనంపల్లి హనుమంతరావు





గాంధీజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు,లాల్ బహదూర్‌శాస్త్రి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# జాతిపిత బాపూజీ, లాల్ బహదూర్ శాస్త్రిల ఆశయాల కోసం కృషి చేయాలి: మాజీ జెడ్పీ చైర్మన్ సరిత

**గద్వాల జిల్లా కేంద్రంలో ఘనంగా మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):** ప్రపంచానికి అహింస, సత్యాగ్రహాన్ని ప్రభోదించి, శాంతి మంత్రమే హక్కుల సాధనకు పోరాటమార్గమని నిరూపించిన ఘనులు మహాత్మ గాంధీ అలాగే అలాగే జై జవాన్, జై కిసాన్ అంటూ దేశ దృక్కోణాన్ని మార్చిన దార్శనికుడు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అని పలువురు పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రభుత్వ, ప్రైటు పాఠశాలలు, కళాశాలల ఆధ్వర్యంలో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ, భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

గద్వాల పట్ట ణంలోని గాంధీచౌక్ వద్ద గాంధీజి విగ్రహానికి, రాజీవ్ మార్గ్‌లోగల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరిత, గద్వాల మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, నాయకులు, కౌన్సిలర్లు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థులు బలిగేర శివా రెడ్డి,అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు ,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కృష్ణవేణి ,రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాసు, కౌన్సిలర్ రజక జయశ్రీ తదితరులు పూల మాల వేసి నివాళులర్పించారు.

అదే విధంగా చింతలపేటలో గాంధీజి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ గ్రంథాలయం చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మార్కెట్ యర్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్, కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, తదితరులు పూలమాల వేసి నివాళ్లులర్పించారు.

బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసుహన్మంతు నాయుడు ఆధ్వర్యంలో మహాత్మగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు ఘన నివాళులర్పించారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు.





గాంధీజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు, గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు




స్వచ్ఛత కార్యక్రమంపై ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ ఐ ఆర్ డి అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది

## స్వభావ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛ్'

# కార్యక్రమం విజయవంతం చేయాలి

**- ఎన్ ఐ ఆర్ డి డిజీ డాక్టర్ జి.నరేంద్ర కుమార్**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 2,(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థలు స్వచ్ఛతాపఖ్వాడా ప్రచారం – 2024 ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛతా పఖ్వాడా ప్రచారం 2024లో భాగంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ సమస్త స్వచ్ఛత అవగాహన, ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమం గాంధీ జయంతి సందర్భంగా బుధవారం నిర్వహించింది. సంస్థలో పనిచేస్తున్న అధ్యాపకులు, సిబ్బంది, ఇతర స్వయం సహాయక సంఘాల కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు. ప్రధాన ద్వారం నుండి డైరెక్టర్ జనరల్ కార్యాలయం వరకు ర్యాలీ ,క్లీన్-అప్ ప్రచారంలో డ్రైవ్ సమయంలో ""స్వభావ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛ' కార్యక్రమం నిర్వహించారు.

ఎన్ఐఆర్‌డిపిఆర్ కమ్యూనిటీతో పాటు కొంతమంది సీనియర్ ఫ్యాకల్టీలు, ఎస్‌హెచ్‌జిల కార్యకర్త, క్యాంపస్ నివాసంలోని పిల్లలు, స్థానిక పురుషులు, మహిళలు, ఇన్‌స్టిట్యూట్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల సంఘం ,రాజేంద్రనగర్ క్రాస్ రోడ్ వరకు రోడ్లు , వీధులను శుభ్రం చేసి, స్వచ్ఛతపై నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్య పరిస్థితి ఊరేగింపు నిర్వహించారు. స్వచ్ఛతపై అవగాహన పెంచే నినాదాలు, స్వచ్ఛతపై బ్యానర్ , ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ కమ్ క్లీన్-అప్ కార్యక్రమాలు నిర్వహించారు. సంస్థలోని మహాత్మా గాంధీ బ్లాక్ దగ్గర ముగిశాయి.అక్కడ సంస్థ డైరెక్టర్ జనరల్ హిందీలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ క్యాంపస్‌లోకి ప్రవేశించే ప్రతి ట్రైనీ మైండ్ సెట్‌లో 'స్వచ్ఛ్ సిటిజన్'గా జీవించాలనే ఆలోచనపై అవగాహన ఈ కార్యక్రమంలో సంస్థ రిజిస్ట్రార్, డైరెక్టర్ మనోజ్ కుమార్, అసిస్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ రఘు , అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి కె ఘోష్ లు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.



సంస్థ ఆవరణలో చెత్త చెదారాన్ని తొలగిస్తున్న సంస్థ డిజీ నరేంద్ర కుమార్



### భారతదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం

# గాంధీజీ పోరాటం మరువలేనిది

**- ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**


**కూకట్‌పల్లి, అక్టోబర్ 2 (నమస్తే ఉదయం):**
గాంధీ జయంతిని పురస్కరించుకుని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని హెచ్పి రోడ్ వద్దగల మహాత్మా గాంధీ విగ్రహానికి ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు, యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ మాజి కార్పొరేటర్ తుము శ్రవణ్ కుమార్, తూము జగదీష్, ఎల్లారావు, శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఓలా, ఊబర్ డ్రైవర్ల సమస్యల

# పరిష్కారానికి కృషి చేస్తా

**- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మల్కాజిగిరి, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):**
ఓలా, ఊబర్ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఓలా, ఊబర్ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు క్యాంపు కార్యాలయంలో



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన డ్రైవర్లు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి తమ సమస్యలను వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ ,కర్ణాటక నుండి వచ్చిన కార్లు హైదరాబాద్ నగరంలో నడవడం తో స్థానికులకు ట్రిప్స్ దొరకడం లేదని కంపెనీలు కూడ ట్రిప్స్ తగ్గించాయని యాజమాన్యాలతో మాట్లాడాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని ను కోరారు. అందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ డాక్టర్ ఇలాంబరి తో మాట్లాడి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.
ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ ని కలిసిన వారిలో ఓలా, ఊబర్ డ్రైవర్ల అసోసియేషన్ ప్రతినిధులు నాగేష్ కుమార్, నరేందర్, వీరేష్ ,ఇతర డ్రైవర్లు ఉన్నారు.

# పచ్చదనంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**

**శంషాబాద్, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):**
పచ్చదనాన్ని పెంపొందిస్తేనే ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారావు అన్నారు. బుధవారం శంషాబాద్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.శంషాబాద్ పోలీస్ స్టేషన్ సమీపంలోని మహాత్మా గాంధీ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శంషాబాద్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్, రాజేంద్రనగర్



మొక్కలు నాటుతున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

నియోజకవర్గం కాంటెస్టెడ్ అభ్యర్థి ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు టి అంజన్ కుమార్,జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, మల్లారెడ్డి,కొండోజు ప్రకాష్ చారి, నాయకుడు కొండా పరమేష్ గౌడ్, కోనమోల్ల దేవేందర్,కోత్వాల్ గూడ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నేడు శంకరాపురం, జిమ్స్ విద్యుత్తు ఫీడర్ పరిధిలో

# సరఫరాలో అంతరాయం

**శంషాబాద్, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):**
షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని శంకరాపురం, జిమ్స్ ఫీడర్ల పరిధిలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. ఉదయం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శంకరాపురం, తొండుపల్లి సుభాషన గ్రీన్ కనెక్ ఫ్యాక్టరీ, ఓంకార్ ట్రాన్స్ పోర్ట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

### విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో

# అంబులెన్స్ సిబ్బందికి సన్మానం

**చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్ స్వామి - అంబులెన్స్ సేవలు అభినందనీయం**

**మొయినాబాద్ అక్టోబర్ 02 (నమస్తే ఉదయం):**
మండల పరిధిలో అంబులెన్స్ సిబ్బంది చేస్తున్న సేవలు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేనివి చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ తెలిపారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మొయినాబాద్ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఏర్పాటు చేసిన 108 సిబ్బంది సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సిబ్బంది, శ్రీకాంత్, రాజేష్, సామప్ప లకు శాలువాలు పూలమాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాత్రి పగలు ఎప్పుడు ఫోన్ చేసినా అత్యవసరంగా ఆదుకునే 108 సిబ్బంది ని అభినందించారు డాక్టర్ల కన్నా ముందుగా ప్రథమ చికిత్స తో పాటు వైద్యం అందిస్తు వారి ప్రాణాలను కాపాడుతున్న వారి అమ్ సేవలను వెలకట్టలేమన్నారు మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు రాంపల్లి సంతోష్ చారి,సభాధ్యక్షులు వడ్ల నరసింహ చారి నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రంగరాజన్ అభినందించారు సమ సమాజం నిర్మాణం జరగాలంటే ప్రతి ఒక్కరి చేయూతన ఎంతో అవసరమన్నారు గ్రామాలలో ప్రధాన రోడ్డు మార్గాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడుతున్న 108 సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించాలి తెలంగాణ రాష్ట్రంలో 108 అంబులెన్స్ సేవలు చేస్తున్న యువకులను ఆదర్శంగా తీసుకోవాలి చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ అన్నారు. బుధవారము మొయినాబాద్ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.



ఈ సందర్భంగా దేశంలో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న వేల ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు అంబులెన్స్ సేవలు ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 108 అంబులెన్స్ సేవలు నిర్వహించడం జరుగుతుందని ఆయన సూచించారు నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందిస్తూ విశ్వకర్మ సంఘ సభ్యులను అభినందించారు సమ సమాజం కోసం సేవ చేస్తున్న వారిని గుర్తించి అభినందించినప్పుడే మరిన్ని సేవలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు సేవా భావం కలిగిన వారిని ఉత్సాహపరిచి గుర్తించాలని సూచించారు ప్రస్తుత కాలంలో రోడ్డు ప్రమాదాలు అనేకంగా జరుగుతున్నాయని ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని కొట్టుమిట్టాడుతున్న తరుణంలో వారిని 108 కి ఫోన్ చేస్తే వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని ప్రాణాపాయంలో ఉన్న వారిని ఆస్పత్రులకు చేర్చే సిబ్బంది ని సన్మానిస్తున్నందుకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు రోడ్డు ప్రమాదాల్లో రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాలు ప్రాణంగా పెట్టుకుని ఉన్నవారిని దేవుళ్ళ వచ్చి ప్రథమ చికిత్స చేస్తూ ఆసుపత్రికి తరలించే ఇలాంటి వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు ఈ సన్మాన కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు రాంపల్లి సంతోష్ కుమార్ చారి, మండల గౌరవాధ్యక్షులు వడ్ల నరసింహచారి,

ఈ కార్యక్రమంలో బాలాజీ భక్తుడు పవన్ కుమార్, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు సంతోష్ కుమార్ చారి, సభాధ్యక్షుల నరసింహ చారి, ఆలయ అర్చకుడు రంగరాజన్ చేతుల మీదుగా సిబ్బందిని శాలువలో పూలమాలతో సత్కరించారు సంఘ నాయకులు కృష్ణమాచారి, నరసింహ చారి, శ్రీనివాస్ చారి, నరహరి చారి, నరేష్ చారి, భానుచందర్ చారి రంగారెడ్డి జిల్లా బీసీ సంఘం నాయకులు రామచందర్ గురుస్వామి పాల్గొన్నారు.

### ఉద్యాన రైతులు నూతన సాంకేతిక

# పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.నీరజ ప్రభాకర్**

**ఉద్యాన వర్సిటీ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల రైతులకు ఉచితంగా కూరగాయ విత్తనాలు, ఇన్ పుట్ పంపిణీ**

**సిద్దిపేట జిల్లా(ములుగు), అక్టోబర్ 2(నమస్తే ఉదయం):**
సెంట్రల్ సెక్టార్ స్కీమ్, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఎస్సీ సబ్ సబ్ ప్లాన్ కింద ఎస్సీ రైతుల కోసం శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కూరగాయ పంటల సంబంధించిన ఇన్‌పుట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. సిద్దిపేట జిల్లా నర్సంపల్లి, ములుగు, మైసంపల్లి గ్రామాలకు చెందిన 65 మంది




కూరగాయలు, ఆయిల్ పామ్ రైతులకు టొమాటో, వంకాయ, బెండ విత్తనాలు మల్చ్ షీట్, ఫ్రూట్ ఫ్లై నివారణ కోసం కోసం ఫెరోమోన్ ట్రాప్స్, బయోఫెర్టిలైజర్స్ - అజోటోబాక్టర్, ఫాస్ఫోబాక్టీరియా, వి ఏ ఎం, బయోకంట్రోల్ ఏజెంట్లు - ట్రైకోడెర్మా , ఈపి నెమటోడ్‌లు, రైనోసెరోస్ బీటిల్ ఫెరోమోన్స్ అందించారు. ఈ సమగ్ర ప్యాకేజీ రైతులకు ఎరువులు , పురుగుమందుల వినియోగాన్ని తగ్గించడానికి , భవిష్యత్తులో సహజ వ్యవసాయ పద్ధతులకు అలవాటు పడటానికి సహాయపడుతుందని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. నీరజా ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డీన్ డాక్టర్ ఎం. రాజశేఖర్ ,ఐసిఎఆర్ నోడల్ ఆఫీసర్ సువర్ణ, సిద్దిపేట జిల్లా డి హెచ్ ఎస్ ఓ డాక్టర్ ఎస్ మల్లేష్, గజ్వేల్ ఉద్యాన శాఖ అధికారిణి అసిస్టెంట్ ప్రొఫెసర్ సౌమ్య పాల్గొని మాట్లాడారు.



వృద్ధ దంపతులకు భోజనం అందజేస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్

### రాజేంద్రనగర్ ట్రాఫిక్

# పోలీసుల ధాతృత్వం

**పిల్లలు ఉన్నా పట్టించుకోని, వృద్ధ దంపతులకు పోలీసులు తోడ్పాటు**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):**
పిల్లలు ఉన్న పట్టించుకోని తల్లిదండ్రులు అనాదలుగా నగరానికి వచ్చి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ బ్రిడ్జి కింద నివాసం ఉంటున్న దంపతులకు ట్రాఫిక్ పోలీసులు తోడ్పాటు అందిస్తున్నారు.
మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండలం మాసన్ పల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య, నరసమ్మ దంపతులకు 5 మంది పిల్లలు ఉన్నారు.... ఇద్దరు దంపతులు వృద్ధులు కావడంతో వీరిని కన్న పిల్లలు పట్టించుకోకపోవడంతో మహబూబ్ నగర్ ప్రాంతం నుండి అరంఘర్ వద్దకు వచ్చి ఇద్దరు వృద్ధ దంపతులు రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ గగన్ పహాడ్ అండర్ పాస్ బ్రిడ్జి కింద తలదాచుకుంటున్నారు... ఇదే క్రమంలో అదే ప్రాంతంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేందర్, ట్రాఫిక్ హెూం గార్డ్‌లు చిరంజీవి శివకుమార్ లు వీరిని గమనించి వారి దీనస్థితిని గమనించి ప్రతిరోజు వారికి భోజనాన్ని అందిస్తున్నారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడే ప్రయత్నం చేయగా వారు కనీసం ట్రాఫిక్ పోలీసుల ఫోన్ కాల్ కి కూడా స్పందించడం లేదని పోలీసులు తెలిపారు.

### బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో

# ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**తొమ్మిది రోజులు ఘనంగా అమ్మవారికి పూజలు**

**ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమం**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్‌లో గల నల్ల పోచమ్మ దేవాలయంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు బుధవారం మహాలయ అమావాస్య సందర్భంగా దాతల సహకారంతో పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది. ప్రతి అమావాస్యకు బాబుల్ రెడ్డి నగర్ కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం జరుపుకోవడం ఆనవాయితీగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పోచమ్మ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ లైట్లు తో తీరొక్క పూలతో
(రంగురంగుల పూలతో) దేవాలయాన్ని అతి సుందరంగా అలంకరణ చేశారు.
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి గా, శ్రీ గాయత్రీ దేవిగా, శ్రీ అన్నపూర్ణ దేవిగా ,
శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవిగా ,
శ్రీ మహా చండీ దేవిగా ,
శ్రీ మహాలక్ష్మి దేవిగా ,
శ్రీ సరస్వతి దేవిగా ,
(మూల నక్షత్రం),
శ్రీ దుర్గా దేవిగా (దుర్గాష్టమి) ,
శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా ,
శ్రీ రాజరాజేశ్వరి దేవిగా
అవతారంలో ప్రతిరోజు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరణ చేసుకుంటూ ప్రతిరోజు దేవాలయంలో వివిధ కార్యక్రమాలు జరుపుకోవాలని ఆలయ కమిటీ తెలిపింది. చివరి రోజు అయిన దసరా పండుగ విజయదశమి రోజున మేళ తాళాలతో భాజ భజన్త్రీలతో ఆటపాటలతో జమ్మి కి



బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ ఆలయంలో భక్తులకు భోజనం వడ్డిస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్తా

రావడం జరుగుతుంది.
జమ్మి చెట్టుకు పసుపు, కుంకుమ, పూలు పత్రి కొబ్బరికాయలు తోటి పూజించి ఒకరికొకరు కలుసుకొని దసరా శుభాకాంక్షలు తెలపడంతో ఈ దసరా నవరాత్రి ఉత్సవాలు పోచమ్మ గుడి దగ్గర జరుపుకొని అక్కడితో దసరా ప్రోగ్రాం ముగియడం జరుగుతుంది ఈ కార్యక్రమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరుపుకున్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ఎస్ వెంకటేష్, మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్తా, స్థానిక నాయకులు పోతురాజు మల్లేష్, బెల్లంపల్లి వెంకటేష్, లక్ష్మణ్, ఎల్ కిష్టప్ప, ఎస్ హనుమంతు, సెంట్రింగ్ శంకర్, బిజెపి యువమోర్చా నాయకులు వెంకటరమణ గుప్తా, జగదీష్ ,ఆవుల కృష్ణ, ఎం మల్లేష్ ,కే శేఖర్, రమేష్ రెడ్డి, దుప్పల్లి శివకుమార్, కాడి అంజి, జి రాజ్ కుమార్ ,సెంట్రింగ్ సాయి
రాజ్ కుమార్,ఎలక్ట్రిషన్ జాజాపురం నరేష్, దేవాలయ కమిటీ సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## మురుగు రహిత నగరమే

# లక్ష్యంగా జలమండలి

### రాజేంద్రనగర్ జలమండలి జిఎం సాయి లక్ష్మి

### సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ, భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యంగా జలమండల్ 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ

**రాజేంద్రనగర్, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):** సీవరేజ్ పైపులైన్ల వ్యర్థాల తొలగింపు , ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం కోసం జలమండలి 90 రోజుల ప్రణాళిక కు శ్రీకారం చుట్టిందని జరమండలి రాజేంద్రనగర్ డివిజన్ జనరల్ మేనేజర్ సాయి లక్ష్మి తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ లోగల జలమండలి కార్యాలయంలో

జలమండలి ఆధ్వర్యంలో 02 అక్టోబర్ 2024 నుండి 31 డిసెంబర్ 2024 వరకు చేపట్టనున్న సీవరేజ్ పైపులైన్ల వ్యర్థాల తొలగింపు, ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం కార్యక్రమం రోజా విస్తృత ప్రచారాన్ని డిజిఎం జోహార్, మేనేజర్లు సాజిద్, శ్రావ్య రెడ్డి, ఇన్స్పెక్టర్లు జావిద్, అక్తర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం సాయి లక్ష్మి మాట్లాడుతూ...

ప్రపంచంలోని సకల జీవరాశులకు నీరు ప్రాణాధారం అన్నారు. జజలమండలి నగరంలోనే కాకుండా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న 190 గ్రామాలకు కూడా మంచినీటిని సరఫరా చేస్తోందన్నారు. లక్షలాది మందికి అందిస్తున్న ఈ ముంచినీరు గోదావరి, కృష్ణా నదుల నుంచి పైపుల ద్వారా ఇంటింటికి సరఫరా చేస్తోందన్నారు. తాగునీటితో పాటుగా ఇంట్లో బోర్లు ప్రజలు వాడుతుంటారు. మనం వాడిన ఈ నీరంతా మురుగు రూపంలో తిరిగి బయటకు రావడం మనకు తెలుసు. ఈ మురుగు నీటి వల్ల భూగర్భ జలాలు కలుషితం కాకుండా సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ ద్వారా శుభ్రం చేసిన అనంతరం మూసీలోకి వదలడం జరుగుతుంటుందన్నారు. హైదరాబాద్ నగరంలో 1450 చదరపు కిలోమీటర్ల వైశాల్యంతో వేలాది బస్తీలున్న నగర జనాభాకు ఒకవైపు మంచినీటిని అందిస్తూనే, నగర ప్రజలు వదిలిన లక్షలాది ఎమ్మెల్టీల మురుగునీటిని కూడా శుభ్రం చేస్తూ భూగర్భ జలాలు కలుషితం కాకుండా నిరోధించడం జరుగుతున్నదన్నారు. ఈ ప్రక్రియ వెనుక వేదిమంది కార్మికులు, సిబ్బంది పనిచేస్తున్నారు.

దాదాపు 22 లక్షల కుటుంబాలు నివసిస్తున్న హైదరాబాద్‌లో నెలకు 40 వేలకుపైగా సీవరేజ్ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిలో 90 శాతం వరకు జలమండలి పరిష్కరిస్తోందన్నారు. మురుగు నీరు, ఎస్టీపీల నిర్వహణ కోసం ఏటా కోట్ల రూపాయలు వెచ్చిస్తోందన్నారు.

హైదరాబాద్ అర్బన్ అగ్లోమెరేషన్ పరిధిలో ప్రస్తుతం రోజూ 1950 ఎంఎల్టీల మురుగు నీరు ఉత్పన్నమవుతోందని, ఇది జీహెచ్ఎంసీ ప్రాంతంలో 10650 ఎంఎల్టీలుగా ఉంది. ఇప్పటికి 25 ఎస్టీపీల ద్వారా 772 ఎంఎల్టీల మురుగు నీటిని (46 శాతం) శుద్ధి చేస్తున్నార న్నారు. ఇది దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే అధికం మిగిలిన 878 ఎంఎల్టీల మురుగు నీటిని శుభ్రం చేయడానికి రూ.3866.41 కోట్ల వ్యయంతో కొత్తగా 25 ఎస్టీపీల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. మరో 39 కొత్త ఎస్టీపీలకు పరిపాలనా అనుమతి లభించిందని జిఎం సాయి లక్ష్మి తెలిపారు. వీటి నిర్మాణం, నిర్వహణకు ప్రభుత్వం వందల కోట్లు వెచ్చిస్తోందన్నారు.

నగరంలో సుమారు ఐదున్నర లక్షల మ్యాన్ హోల్స్ ఉన్నాయి. మురుగు నీటి విషయంలో భూగర్భంలో వేసిన పైపుల ద్వారా ఈ మురుగు నీటి ప్రవాహాన్ని కనిపెట్టడానికి ఏర్పాటు చేసిన ఈ మ్యాన్ హోల్స్ లో ప్రజలు మనం నిత్యం వాడే షాంపూ ప్యాకెట్స్, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఆహార పదార్థ వ్యర్థాలు, బట్టలు, దిండ్లు, పరుపులు, పాలిథిన్ కవర్లు, సీసాలు, గాజు ముక్కలు, రాళ్లు, ఇటుకలు మొదలైన అనేక ఘన వ్యర్థాలు (%వాశీశ్రీఱఅ ఔఘఝస్త్రవ%) వేయడం వల్ల మురుగు నీరు ఉప్పొంగి రహదారులపైకి వస్తుందని , మురుగు నీరు బయటకు రావడం వల్ల పరిసర ప్రాంతాలు దుర్గంధంతో నుండి వాతావరణం కలుషితం తో దోమలు వ్యాపిస్తాయన్నారు. జ్వరాలు, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని , హోటళ్లు, హాస్టళ్లు, హాస్పిటళ్లు ,, షాపింగ్ మాళ్లు.. ఘన పదార్థాల్ని సీవరేజ్ లైన్ లోకి పంపించడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఘన వ్యర్థాలను మ్యాన్ హోల్స్ లో వేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ సమస్యను నివారించడానికి తప్పనిసరిగా సిల్ట్ ఛాంబర్ నిర్మించుకోవాలి. మ్యాన్ హోల్స్ నిండినపుడు మనుషులను మ్యాన్ హోల్స్ ల్లో దించడం చట్టరీత్యా నేరం. 10 సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే షాంపూ ప్యాకెట్స్, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు, పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్స్ మ్యాన్ హోల్స్‌లో వేయవద్దన్నారు. ప్రతి వాణిజ్య కార్యకలాపాలు నడిపించే ప్రతి భవనంలో సిల్ట్ ఛాంబర్స్ నిర్మించుకోవాలన్నారు.

మ్యాన్ హోల్స్ లో ప్రైవేటు వ్యక్తులను మనుషులను దించవద్దని,మ్యాన్ హోల్స్ నిండినపుడు వెంటనే జలమండలి కస్టమర్ కేర్ నెంబర్ 155313 కు ఫిర్యాదు చేయాలని జిఎం సాయి లక్ష్మి ప్రజలకు సూచించారు.

## డిసెంబరు 12,13 తేదీలలో

# రాజేంద్రనగర్‌లో జాతీయ సదస్సు

**రాజేంద్రనగర్, అక్టోబరు2(నమస్తే ఉదయం):** ఇండియన్ ఫైటో పాతోలాజికల్ సొసైటీ (ఐ పీఎస్ ), డెక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ పాతోలజిస్ట్స్ (డీఎస్ పీపీ) సంయుక్తంగా వ్యవసాయ యూనివర్సిటీ లో డిసెంబరు 12-13 నిర్వహించ తలపెట్టిన జాతీయ సదస్సు బ్రోచర్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐపీఎస్ తొలిసారిగా వ్యవసాయ యూనివర్సిటీలో జరుపబోయే సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఐ పీఎస్ సెంట్రల్ జోన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ విద్యా సాగర్ మాట్లాడుతూ... ఈ సమావేశంలో సుమారు నాలుగు వందల మంది దేశం లోని పేరుగాంచిన శాస్త్రవేత్తలు పాల్గొంటారన్నారు.

పైరులపై ఆశించు తెగుళ్ళ, వాటి నివారణ, నూతన ఆవిష్కరణల గూర్చి చర్చిస్తార న్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ మాజీ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.ఆర్ జగదీశ్వర్, విశ్వ విద్యాలయ హెడ్ డా. సుధాకర్, వరి శాస్త్రవేత్త డా. శ్రీనివాస ప్రసాద్ ఐ పి ఎస్ కార్యవర్గ సభ్యులు డా. మల్లయ్య, డా.కిరణ్, డా.మాధవి, పరుశురాం పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## మంత్రి కొండ సురేఖ వ్యాఖ్యలు

# మహిళా సమాజానికే కళంకం

### - మాజీ కౌన్సిలర్ వెంకటేష్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):** మంత్రి కొండ సురేఖ మంత్రి కేటీఆర్ పై చేసిన వ్యాఖ్యలు మహిళ సమాజానికి కళంకం అని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్కు చెందిన మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...



మంత్రిగా, మహిళగా ఇలా మాట్లాడడం సమంజసం కాదని హితువు పలికారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడే భాష తెలుగు రాష్ట్రాల ఆడపడుచుల తలదించు కునేలా ఉన్నాయాన్నారు. ఉన్నతమైన పదవిలో ఉండి ఆ పదవికి చెడ్డపేరు తెస్తున్నారని, ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున ఫ్యామిలీ అంటే ఒక ఉన్నతమైన, గౌరవమైన ఫ్యామిలీ గా గుర్తింపు ఉందని, ఆ కుటుంబం పై మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అహంకారంతో ఉండడం వల్లే ఏ పార్టీ లో కూడా ఇమ్ముడలేక పోయారని, ఊసరవెల్లి రంగులు మారుతున్నట్లు కొండా సురేఖ పార్టీలు మారుతుంటారని ఆయన తీవ్రంగా విమర్శించారు. మీ తరం కాదు కదా... మీ కాంగ్రెస్ పార్టీ తరం కూడా కాదన్నారు. బిఆర్ఎస్ నాయకుల మీద ఎన్ని దాడులు చేసిన లేనిపోని అబండాలు వెసిన తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింధని, కెటీఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ ప్రజానీకం మర్చిపోరన్నారు. ఖబర్దార్ కొండా సురేఖ మీరు నోటికొచ్చినట్లు మాట్లాడితే తెలంగాణ ప్రజలే రాబోయే రోజులలో తరిమి తరిమి కొట్టాల్సి వస్తుంది గుర్తుంచుకోండన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థునులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు లక్ష్మీప్రసన్న, అనిత షూటింగ్ బాల్ లో జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాద్యాయులు జహురుద్దీన్, పీఈటి స్రవంతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ 3 నుండి 5వరకు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో జరుగు రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్ పోటీలకు గద్వాల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు జహురుద్దీన్, పీఈటి స్రవంతి సీనియర్ ఉపాధ్యాయులు రాజానందం, ఉపాధ్యాయులు అభినందించారు.





రామకృష్ణాపురం గ్రామంలో గాంధీజీ జయంతి సందర్భంగా
ఆయన విగ్రహానికి నివాళులర్పిస్తున్న బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మూలమల్ల యుగంధర్ రెడ్డి

# గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేస్తాం

### - బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మూలమల్ల యుగంధర్ రెడ్డి

**కొత్తకోట, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):** గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం సమిష్టిగా ముందుకు సాగుదామని కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మూలమల్ల యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలో గాంధీజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ... జాతిపిత మహాత్మా గాంధీ సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా,స్వాతంత్ర్యాన్ని సాధించటంలో కీలక పాత్ర పోషించారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ కి నివాళులు అర్పించిన వారిలో కొత్తకోట మండల మాజీ వైస్ ఎంపీపీ బి.రాములు , సింగిల్ విండో డైరెక్టర్ యం.శ్రీనువాసులు, మాజీ ఉప సర్పంచ్ కె.జగతి (జగదీశ్), సి.శివప్రసాద్ మండల పార్టీ బిసి సెల్ ఉపాధ్యక్షుడు భరత్ యాదవ్ ,మైనార్టీ నాయకులు యం.డి వహీద్ ,మండల పార్టీ యస్.సి సెల్ ఉపాధ్యక్షుడు చిన్నపాగ రాము, పార్టీ యూత్ అధ్యక్షుడు యం.డి హాలీం ,నాయకులు గోబ్బూరి స్వామి సాగర్, ఎస్.కె మహమూద్, మున్నూరు శివశంకర్, బత్తుల శ్రీను యాదవ్, టైలర్ కృష్ణ, ఎం నరసింహ, కుమ్మరి విజయ్, ఎండి మూవీన్, నక్కల బాలరాజ్, బత్తుల చిన్న నాగేష్, బత్తుల రాములు, చిన్న కాశీం, బి.నరసింహ యాదవ్, ఎం చిన్న నరసింహ, యువ నాయకులు బి.ఆంజనేయులు యాదవ్, గఫార్, చిన్నపాగ మొగులన్న, శివ, మురళి, బి.అబ్దుల్లా,తెలుగు శాంతన్న తదితరులు పాల్గొన్నారు.




మోజర్ల ఉద్యాన కళాశాలలో గాంధీజీ జయంతిలో పుష్పాంజలి ఘటిస్తున్న డాక్టర్ సైదయ్య

## అహింస, శాంతి, సహనం, సామరస్యం విలువలను

# విద్యార్థులు అలవర్చుకోవాలి

### - ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య

**కొత్తకోట, అక్టోబర్ 2(నమస్తే ఉదయం):** అహింస, శాంతి, సహనం, సామరస్యం విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. బుధవారం పెద్దమందడి మండలంలోని మోజర్ల లోని ఉద్యాన కళాశాలలో జాతిపిత మహాత్మా గాంధీజీ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా... ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ... సత్యం, అహింస, శాంతి అనే గాంధీ ఆదర్శాలను ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికి ప్రజల్లో లోతుగా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయన్నారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించినందుకు గాంధీజీని జాతి పితామహుడు అని పిలుస్తారని ఆయన అన్నారు. గాంధీ వార సత్వం మన దేశ సరిహద్దులకు మించి విస్తరించి ఉందని, తన నాయకత్వం ద్వారా, శాంతియుత మార్గాల ద్వారా మార్పును సాధించవచ్చని ప్రపంచానికి చూపించాడన్నారు. తత్వశాస్త్రం, అహింసా ప్రతిఘటన, సత్యాగ్రహ భారతదేశం స్వాతంత్ర్య పోరాటంలో మాత్రమే కాకుండా వివిధ ప్రపంచ పౌర హక్కుల ఉద్యమాలలో కూడా శక్తివంతమైన సాధనంగా మారిందని కొనియాడారు.

నిజమైన స్వాతంత్ర్యం కేవలం రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే కాకుండా సమాజ ఉద్ధరణ, అంటరానితనం నిర్మూలన, మహిళా సాధికారత, గ్రామీణ జీవన పరిస్థితుల మెరుగుదల గురించి కూడ గాంధీజీ దృఢంగా విశ్వసించారని, అతను స్వయం-విశ్వాసం (స్వదేశీ) కోసం వాదించాడు. భారతీయులు స్థానిక వనరులను ఉపయోగించాలని, ఖాదీని ధరించాలని, స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించారని డాక్టర్ పి.సైదయ్య చెప్పారు. ప్రతి ఒక్కరికీ గాంధీ నిలబెట్టిన విలువలను గుర్తు చేద్దాం అని డాక్టర్ పి.సైదయ్య పిలుపునిచ్చారు. హింస, విభజన తరచుగా ఆధిపత్యం చెలాయించే నేటి ప్రపంచంలో, అహింస, సహనం , సామరస్యం అనే సూత్రాలు గతంలో కంటే చాలా సందర్భోచితంగా ఉన్నాయి. గాంధీ ఒకసారి ఇలా అన్నారు. మీరు ప్రపంచంలో చూడాలనుకునే మార్పుగా ఉండండి. ప్రేమ, గౌరవం మరియు సమానత్వం యొక్క విలువలను మూర్తీభవించడం ద్వారా సమాజాన్ని తీర్చిదిద్దే శక్తి మనలో ప్రతి ఒక్కరికి ఉందని' గుర్తుచేశారు.

బి.రాజశేఖర్ (కీటక శాస్త్రం విభాగం), విద్యార్థి వ్యవహారాల ఇన్చార్జ్ ద్వారా ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ షహనాజ్, డాక్టర్. జె. శ్రీనివాస్, డాక్టర్. జి. విద్య, డాక్టర్. పి. గౌతమి, టి. బేబీరాణి, బి. చంద్రశేఖర్, బోధ నేతర సిబ్బంది , వ్యవసాయ యుజి,డిప్లొమా విద్యార్థులు పాల్గొన్నారు.



## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్,అక్టోబర్ 02(నమస్తే ఉదయం):** జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.

రాజేంద్రనగర్‌లోని పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి రిజిస్ట్రార్ డాక్టర్ పి.రఘురాంరెడ్డి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొని మహాత్ముడికి నివాళులు అర్పించారు.

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733